www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 24 (కాంప్లిమెంటరీ కాపీ) | శనివారం | 04.05.2024




ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న సంచలనం తీసుకున్నారు. రాజకీయాల్లో ఇప్పటి ఏ నాయకుడు చేయని విధంగా తన కుటుంబం ఆస్తి రూ.1.50 కోట్లను ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్‌గా నామినేషన్ వేసి అందరి దృష్టిని ఆకర్శించారు. ఆయన నిర్ణయంతో రాజకీయవర్గాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ఒక మామూలు జర్నలిస్టుగా తన ప్రస్థానం మొదలుపెట్టిన మల్లన్న కేసీఆర్ అహంకారాన్ని ఎదురించి గద్దె దించడంలో కీలక పాత్ర పోషించారనడంలో అతియోక్తిలేదు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్‌గా ఉన్న తీన్మార్ మల్లన్న తన ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చారు. మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్.. శుక్రవారం ఆయన నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు వేశారు.

- మన చౌరాస్తా, నల్లగొండ

## సంచలనాల..
# మల్లన్న..

### ఆస్తులన్నింటినీ ప్రభుత్వానికి రాసిచ్చిన మల్లన్న

- బాండ్ రూపంలో రూ.కోటిన్నర ఆస్తి ప్రభుత్వానికి..
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- తనలాగే చేయాలంటూ ప్రత్యర్థులకు సవాల్
- గత ఎన్నికలో ఇండిపెండెంట్‌గానే ప్రత్యర్థులకు ముచ్చెమటలు



## బీజేపోళ్లు దేవుళ్లకే శఠగోపం పెట్టిండ్రు

3

- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు




## ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

2

- వరంగల్ సీపీ కిశోర్ ఝా




## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

3

- పోస్టల్ బ్యాలెట్‌ను పరిశీలించిన కలెక్టర్